www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 18 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08

# సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**భావితరాలకు బతుకమ్మ వారసత్వం**

**తీరొక్క పూలతో బతుకమ్మ**

**హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప ఆస్తి, పండుగలు, సంప్రదాయాలు, ఆచారాలు సాంస్కృతిక విలువలు వంటి బతుకమ్మ పండుగను భావితరాలకు అందించాలని పంచాయతీరాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన బతకమ్మ ..మిగతా 2లో



# ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా

**పేదింటి పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత**

**60 మందికి కళ్యాణలక్ష్మి**

**షాదీ ముబారక్ చెక్కుల పంపిణి**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల 60 మంది లబ్ధిదారులకు రూ.60,06,960 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చే ఆడబిడ్డలకు కానుకగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను విడుదల చేయడం సంతోషకరమన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి దాదాపు 500 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ..మిగతా 2లో

# పచ్చదనం పరిఢవిల్లాలి

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రూ.37.50 లక్షల మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు**

**ప్రభుత్వ హాస్పటల్ లో 20 మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమం**

**మొక్కలు నాటిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**





**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూర్, మూడు చింతలపల్లి, జగన్ గూడ, కేశవరం, అద్రాస్ పల్లి, పొన్నల్ వార్డులలో రూ.37.50 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ..మిగతా 2లో

# క్రీడా స్ఫూర్తిని చాటాలి

**యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి**

**క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి**

**ట్రై సిటీస్ హాఫ్ మారథాన్--2026 రెండో ఎడిషన్‌ను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యంపై ..మిగతా 2లో

# స్వీయ గణనతో సమయం ఆదా

**ఖచ్చితమైన జనాభా వివరాల సేకరణ**

**జనాభా గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి**

**రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి**



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** జనాభా గణనలో స్వీయ గణన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, సమయాన్ని ఆదా చేయడంతోపాటు కచ్చితమైన, నాణ్యమైన ..మిగతా 2లో

## స్వీయ గణనతో సమయం ఆదా




**మొదటి పేజీ తరువాయి...**

సమాచారాన్ని సేకరించాలని తెలంగాణ రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరిసూచించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు జనాభా గణన రెండో దశ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, జనాభా గణన నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగాభారతి హోళీ కేరిమాట్లాడుతూ, జనాభా గణన మొదటి దశలో గృహాల జాబితా తయారీ, గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. రెండో దశలో ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్వీయ గణనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సంబంధిత యాప్‌లో ముందుగానే నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వీయ గణన పూర్తయిన అనంతరం ఎన్యూమరేటర్లు సంబంధిత కుటుంబాలను సందర్శించి, నమోదు చేసిన వివరాలను పరిశీలించాలని, అవసరమైన చోట సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎన్యూమరేటర్ల పని భారం తగ్గడంతోపాటు ప్రజల సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. జిల్లా జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్ణీత సమయంలో స్వీయ గణన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర శాఖల సిబ్బంది సహకారంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనతో వివరాల కచ్చితత్వంగతంలో నిర్వహించిన హౌస్‌లిస్టింగ్ ఆపరేషన్ లో సేకరించిన వివరాలను ఆధారంగా తీసుకొని, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె సూచించారు. జనాభా పెరుగుదల, కొత్త నిర్మాణాలు, వలసలు, గుర్తింపునకు నోచుకోని నివాసాలు, సంస్థాగత గృహాలు, ఖాళీ గృహాలు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు. ఇల్లు లేని వ్యక్తులతో సహా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జనాభా గణనలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీపీఓ గీత, ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా



**మొదటి పేజీ తరువాయి...**

ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల తహసీల్దార్లు హేమలత, సరోజ పావని, సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని చాటాలి

**మొదటి పేజీ తరువాయి...**

అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ కార్యక్రమం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్, క్రెడాయ్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్--2026 రెండో ఎడిషన్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై 5కే పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని, శారీరక వ్యాయామం, క్రీడలు, ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళన, ఇతర అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలను జీవితంలో





భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మారథాన్‌లో సుమారు నాలుగు నుంచి ఐదు వేల మంది పాల్గొనేందుకు నమోదు చేసుకోవడం సంతోషకరమన్నారు.

వరంగల్, హనుమకొండ నగరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే గ్రామీణ ప్రాంత యువతకు తగిన అవకాశాలు కల్పించి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, మారథాన్ నిర్వాహకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రన్నర్లు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**మొదటి పేజీ తరువాయి...**

పండుగ సంబరాలకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో బతుకమ్మ ఆడారు. తెలంగాణలో ఆడపడుచు ఇంటికి వచ్చిన సందర్భంగా ఇంటిల్లిపాది కాకుండా ఊరంతా తీరొక్క పూలతో బతుకమ్మలు చేసి ఆటపాటలతో సంప్రదాయాన్ని చాటుకుంటారని మంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కు వరుసగా రెండవసారి తాను బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషమని సీతక్క అన్నారు. మన పూర్వీకులు అందించిన ఈ బతుకమ్మ పండుగ సంబరాలను మరింత సంప్రదాయంగా జరుపు




కోవాలని ఆమె తెలంగాణ ఆడపడుచులకు పిలుపునిచ్చారు. బతుకమ్మ వంటి సంప్రదాయ వారసత్వాన్ని ముందు తరాలకు అందించాలన్న సీతక్క ఈ సందర్భంగా బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు అత్తులూరి అరుణ, ఎ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, మర్యాద రమాదేవి, రచన ముదుంబై, ఎన్. శ్రీనివాసరెడ్డి, అశోక్ దయ్యాల, అమిత్ బట్టు , సైకాలజిస్ట్ డాక్టర్ ఛాయా లత సహ సీనియర్ మహిళా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా జర్నలిస్టుల తో సహ సీనియర్ మహిళా సభ్యులు ఆటపాటలతో ఈ బతుకమ్మ వేడుక ఉత్సాహంగా నిర్వహించారు.

# పచ్చదనం పరిఢవిల్లాలి

**మొదటి పేజీ తరువాయి...**

శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 4, 6వ వార్డుల్లో రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు, 16, 17, 18, 19వ వార్డుల్లో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, మట్టి రోడ్ల అభివృద్ధి, వైకుంఠధామం మరమ్మతులు, వాటర్ పైప్‌లైన్ పనులు, 13, 14, 15వ వార్డుల్లో రూ.7.50 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వాటర్ పైప్‌లైన్ పనులు, 20, 24వ వార్డుల్లో రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు, 22, 23వ వార్డుల్లో రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు, 11, 12వ వార్డుల్లో రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి చైర్మన్ జాము రవితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మోర్సుబాయి శశిరేఖ, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, గిరిపల్లి రమేష్, గిరిపల్లి జ్యోతి, గుండ్లపల్లి మహేశ్వరి, చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, గూడ జంగారెడ్డి, ఇరి స్వప్న, కొంపల్లి మాధవి, ఆది అజయ్ కుమార్, పులి ప్రభాకర్, కొల్లాస్ రాజు, మడబోయిన మౌనిక, మున్సిపల్ డీఈ స్వూర్తి, నాయకులు మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, దత్తు గౌడ్, రాంరెడ్డి, స్వామి, యాదగిరి, నర్సింలు, రవీందర్ రెడ్డి, నవీన్, నాగరాజు, సంజీవ, వెంకటేష్, బలరాం, ప్రభాకర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**హాస్పటల్ లో 20 వేల మొక్కల మెగా ప్లాంటేషన్**

మూడుచింతలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి



ప్రాంగణంలో 20 వేల మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రారంభించారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో శనివారం ఉదయం ఎస్‌బీఐ సీఎస్ఆర్ నిధులతో ఐజీఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన 20 వేల మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడంతో పాటు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జాము రవి, వైస్ చైర్‌పర్సన్ మోర్సుబాయి శశిరేఖ, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, ఆది అజయ్ కుమార్, కొల్లాస్ రాజు, గిరిపల్లి రమేష్, నాయకులు మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి, సంతోష్ రెడ్డి, నర్సింలు, నాగరాజు, మురళి, ఐజీఎఫ్ సిబ్బంది శిరీష, రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గ మాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ప్రతిష్టించిన దుర్గా మాతా మండపాల వద్ద మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా వార్డులలో ప్రతిష్టించిన దుర్గా మాతా అమ్మవార్లను దర్శించుకోవడం సంతోషంగా ఉందని మల్లారెడ్డి అన్నారు. అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నాన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు
# ఓటు నమోదు చేసుకోవాలి

### బిఆర్ఎస్ నాయకులు కోరే జంగయ్య



**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు జీహెచ్ఎంసీ ఆదిభట్ల 55వ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు కోరే జంగయ్య కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు, మహిళలు ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సంబంధిత అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని కోరారు. ఒకవేళ ఓటరు జాబితాలో పేరు లేకపోతే, కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తును సమర్పించాలని తెలిపారు.

**ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి**

ఆదిభట్ల 55వ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన గ్రామపంచాయతీ కార్యాలయాలు, సంబంధిత ఎన్నికల అధికారులు లేదా బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలను) సంప్రదించి ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకోవచ్చని కోరే జంగయ్య తెలిపారు. కొత్తగా ఓటు హక్కు పొందాలనుకునే అర్హులైన యువతీ యువకులు, మహిళలు మీ సేవ కేంద్రంలో లేదా సంబంధిత అధికారిక విధానం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత**

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకపోవడం వల్ల ఓటు వేసే అవకాశాన్ని కోల్పోకూడదని అన్నారు. ప్రతి కుటుంబంలోని సభ్యులు తమ ఓటు వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని కోరారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా ప్రజలందరూ చొరవ తీసుకోవాలి అని బీఆర్ఎస్ నాయకుడు కోరే జంగయ్య విజ్ఞప్తి చేశారు.

# యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పున్నం వేణు విమర్శించారు.

రెండు లక్షల ఉద్యోగాలు, నెలకు ₹4,000 నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాసం కార్డు పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, శనివారం కాజీపేట జంక్షన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయకుండా నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి యువతకు న్యాయం చేయాలని పున్నం వేణు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ, చాడ స్వాతి రెడ్డి, కాయిత రాజకుమార్, 62వ డివిజన్ ప్రెసిడెంట్ మేకల శ్రవణ్ యాదవ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శివ, కార్తీక్, గణేష్, సాంబరాజు మహేష్, రవి వర్మ, జిల్లా కార్యదర్శులు భరత్, ప్రణయ్, రాజేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు పాల్గొన్నారు.




# షాద్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. కారు బోల్తా.. ఒకరు మృతి!

### రెండు బైకులను ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు.. ముగ్గురికి గాయాలు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని పరిగి రోడ్డులో గ్రానైట్ కంపెనీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రెండు బైకులను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైకులపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు.

ప్రమాద తీవ్రతకు కారు పల్టీలు కొట్టడంతో అందులో ఉన్న వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను, మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, మృతుడి వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. పట్టణ శివారులో జరిగిన ఈ ప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది.

### వివాహ వార్షికోత్సవం సందర్భంగా పైలట్ రోహిత్ రెడ్డి దంపతులు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



**తాండూరు అక్షిత ప్రతినిధి:** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తన సతీమణి ఆర్తి రెడ్డితో కలిసి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ లోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందారు. వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, దంపతులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి చల్లని దీవెనలు పైలెట్ రోహిత్ రెడ్డి దంపతులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పలువురు ఆకాంక్షించారు. వారి వైవాహిక జీవితం ఆనందంగా సాగుతూ, మరిన్ని మధురమైన క్షణాలతో నిండిపోవాలని, శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామాలయ ధ్వజస్తంభం కోసం రూ.1.80 లక్షల విరాళం...

### మన్మద్ గ్రామంలో ఆలూరు మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుల ఉదారత



**లోకేశ్వరం, అక్టోబర్ 17అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామంలోని శ్రీరామాలయ ధ్వజస్తంభ నిర్మాణం కోసం దివంగత ఆలూరు మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఆలూరు సాయరెడ్డి, ఆలూరు శేఖర్ రెడ్డి రూ. 1,80,000 విరాళంగా అందజేశారు. గ్రామంలోని శ్రీరామాలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బద్దం గంగారెడ్డి, సర్పంచ్ బాయమొల్ల లలిత భోజన్న, ఆలయ కమిటీ చైర్మన్ పృథ్వీరాజ్, జెల్ల నారాయణ, జుట్టు భూమన్న తదితరులు పాల్గొన్నారు...

## మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి ప్రత్యేక పూజలు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆహ్వానం మేరకు ఆయన మహాశక్తి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లికి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి మహాశక్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ భగత్ నగర్ లోని పెద్దమ్మ యూత్ క్లబ్, గోదాంగడ్డ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో వారు స్వయంగా పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ యూత్ క్లబ్ సభ్యులు కుంభం అనిల్, రవి, శంకర్, సంజీవ్, కుంభం సంజయ్, సాయిరాం మరియు గణేష్ యూత్ సభ్యులు అందె మహేష్,, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటును మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్



**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** హైదరాబాద్,రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోఅర్హులైన పట్టబద్రులందరూ తమ ఓటు నమోదు ప్రక్రియను మీ సేవా కేంద్రంలో పూర్తి చేసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఓటరుగా నమోదు అయి ఉన్నవారు కూడా కొత్తగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 6,2026 కావున అర్హులైన ప్రతి ఒక్కరు గడువులోగా ఓటరుగా నమోదు చేసుకొని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ఆయన అర్హులైన పట్టభద్రులకు సూచించారు. 2023 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# పూల సోయగం.. బతుకమ్మ సంబరం!

## మునగాల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మునగాల మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో నరేష్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వసంత, సీఈఓ మహాలక్ష్మి, ఏపీవో శైలజ, ఏఈఓ నాగలక్ష్మి, ఏఈ నాగరత్నమ్మతో పాటు జ్యోతి, అనిత, కవిత, అక్షిత, రజిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.

# ఇందారం గ్రామ శివాలయం కేంద్రంగా ఘనంగా బతుకమ్మ నిర్వహణ

**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజొద్దీన్,ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. సుమారు 300 మంది కుల మతాలకు అతీతంగా పాల్గొనడం జరిగింది. నలుగురు జడ్జిలు బతుకమ్మలను సెలెక్ట్ చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది.

మొదటి బహుమతి 1వ వార్డు మహిళలలకు 10116రూపాయలు,రెండవ బహుమతి 2వ వార్డు మహిళలలకు 5016 రూపాయలు ,3వ బహుమతి 10వ వార్డు మహిళలు 2016రూపాయలు,4వ





బహుమతి 2వ వార్డు మహిళలు1016రూపాయలు గెలుచుకోవడం జరిగింది.

**సోని జ్యువలరీ మంచిర్యాల వారు**

100 మందిని డ్రా పద్దతిలో సెలెక్ట్ చేసి బహుమతులు అందజేయడం జరిగింది.గ్రామ బతుకమ్మలో పాల్గొన్న మిగతా మహిళా సోదరిమణులందరికి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ పాలకవర్గం బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది.గ్రామ మహిళలు బతుకమ్మలతో, కొలటాలతో, ఆట పాటలతో గ్రామం అంత కోలాహలంగా పండగ వాతావరణం నెలకొంది.

సర్పంచ్,ఉపసర్పంచ్,పాలకవర్గం మహిళలను ఇలాంటి తెలంగాణ సంస్కృతి బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నందుకు, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మా ఆత్మ స్థైర్యాన్ని పెంచాలని కోరుకుంటూ సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జైపూర్ .నవీన్ కుమార్, భూమేష్, సోని జ్యువలరీ ప్రేమ్,మహిళా జెడ్జిలు,గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద జానంపేటలో వైభవంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు

## కుంకుమార్చన,చండీ హోమం.. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు



**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ పట్టణ పరిధిలోని పెద్ద జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తి పారవశ్యంతో కొనసాగిన ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కుంకుమార్చన,చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మండప పూజ,కుంకుమార్చన,హోమం, చండీ హోమం తదితర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు**

పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలోనూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో భక్తిభావం, సేవాభావం, ఐక్యతను చాటిచెబుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో

కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి,యుగేందర్,నందకిషోర్,బచ్చలి నరసింహులు,జూపల్లి శంకర్,పాలమాకుల చెన్నయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ సప్ప భూపాల్ రెడ్డి,కంటెస్టెడ్ కౌన్సిలర్లు నక్కల వెంకటేష్ గౌడ్,రాజేందర్ సింగ్,మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,అడ్వకేట్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రాజు,నాయకులు అల్లాడ శేఖర్,ప్రభాకర్,దినేష్ సాగర్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం డి. ముజీబ్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం రోజున బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుడు, అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ షోయబ్ ఉల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్నే ఆయుధంగా చేసుకుని అక్షర పోరాటం చేసిన ధైర్యశాలి, మహనీయుడు షోయబ్ ఉల్లా ఖాన్ అని కొనియాడారు. ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు , నిర్భయ జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మైనార్టీ మోర్చా ప్రతినిధులు,సమీయుల్లా అహ్మద్, మొహమ్మద్ సైద్, అబూబకర్, ఫయాజ్ చిస్తి, సర్దార్, మహమ్మద్ ఆతీఫ్, అమీర్, రౌఫ్ తదితరులు కార్యకర్తలు పాల్గొని అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ సేవలను గుర్తుచేసుకున్నారు.

# పండగ పూట పూల వేట..

**దొరకని తంగేడు**

**ఒకప్పుడు తంగేడు, గునుగు, కట్ల పూలతో బతుకమ్మల సందడి**

**నేడు బంతి పూలతోనే సరి.. పొలాల గట్ల వెంట వెతుకులాట**

**కనుమరుగవుతున్న సంప్రదాయ పూలు..**

**తగ్గుతున్న ప్రకృతి అందాలు**



**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి:** పూల పండుగ వచ్చిందంటే చాలు.. ఆడబిడ్డల సందడి, ఆటపాటలు, రంగురంగుల బతుకమ్మలు కళ్లముందు కదలాడుతాయి.. ఒకప్పుడు తంగేడు, గునుగు, కట్ల పూలతో బతుకమ్మలను పేర్చి, ప్రకృతి ఒడిలో పండుగను జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయం. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. పండుగ వచ్చిందంటే ఒకప్పుడు ఇంటి ముందే కనిపించే పూలు.. నేడు వెతికినా దొరకలేని పరిస్థితి నెలకొంది. పూల సేకరణ కోసం పొలాల గట్లు, బీడు భూములు, రహదారుల పక్కన వెతకాల్సి వస్తోంది. పండుగ వేళ సంప్రదాయ పూల కోసం సాగుతున్న ఈ వేట.. ప్రకృతిలో వస్తున్న మార్పులకు అద్దం పడుతోంది..

**గతంలో ఎక్కడ చూసినా తంగేడు పూలే!**

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగకు కొన్ని రోజుల ముందే పూల సందడి మొదలయ్యేది. పొలాల గట్లు, చేల పక్కన, బీడు భూముల్లో తంగేడు పూలు ఆకట్టుకునేవి. గునుగు, కట్ల పూలు సైతం విరివిగా కనిపించేవి. మహిళలు, చిన్నారులు తెల్లవారుజామునే గుంపులుగా వెళ్లి పూలు సేకరించి, ఇంటికి తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చేవారు. పూల సేకరణ కూడా పండుగలో ఒక భాగంగా ఉండేది. ప్రస్తుతం ఆ దృశ్యాలు చాలాచోట్ల కనిపించడం లేదు. అక్కడక్కడ తంగేడు పూలు కనిపిస్తున్నా, గతంలో మాదిరిగా విరివిగా లభించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

**బంతి పూలతోనే బతుకమ్మలు!**

సంప్రదాయ పూలు దొరకకపోవడంతో మహిళలు ఎక్కువగా బంతి పూలతోనే బతుకమ్మలను పేర్చుతున్నారు. గతంలో సహజంగా లభించే పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించే వారు. ప్రస్తుతం పూల కోసం వెతికినా ఆశించిన స్థాయిలో దొరక్కపోవడంతో అందుబాటులో ఉన్న పూలతోనే పండుగను జరుపుకోవాల్సి వస్తోంది. పూల దుకాణాల్లో లభించే పూలకు ప్రాధాన్యం పెరుగుతుండగా, ప్రకృతిలో సహజంగా పెరిగే సంప్రదాయ పూల ప్రాముఖ్యం తగ్గుతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

**ప్రకృతిని కాపాడితేనే సంప్రదాయానికి జీవం!**

బతుకమ్మ అంటే కేవలం పూలను పేర్చి ఆడుకునే పండుగ మాత్రమే కాదు.. ప్రకృతితో తెలంగాణ ప్రజలకు ఉన్న అనుబంధానికి ప్రతీక. తంగేడు, గునుగు, కట్ల పూల వంటి సంప్రదాయ పూలు అందుబాటులో ఉండాలంటే ఆ మొక్కలను సంరక్షించడంతోపాటు, గ్రామాలు, పట్టణాల పరిసరాల్లో వాటి పెంపకాన్ని ప్రోత్సహించాలి. పొలాల గట్లు, ఖాళీ ప్రదేశాల్లో సహజ వృక్ష సంపదను కాపాడేందుకు ప్రజలు, స్థానిక సంస్థలు చొరవ చూపాలి. పండుగ సమయంలో పూల కోసం వెతికే పరిస్థితి రాకుండా ముందస్తుగా మొక్కల సంరక్షణపై దృష్టి పెట్టాలి. లేదంటే రాబోయే తరాలకు బతుకమ్మ పండుగలో సంప్రదాయ పూల ప్రాధాన్యాన్ని కథల రూపంలో చెప్పుకోవాల్సిన పరిస్థితి రావచ్చు. బతుకమ్మ సంప్రదాయాన్ని కాపాడాలంటే.. ఆ సంప్రదాయానికి ప్రాణమైన ప్రకృతిని కూడా కాపాడుకోవాలి..

## గడ్డంపల్లిలో బతుకమ్మ ఘాట్ పనులు ముమ్మరం

**గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్‌ను సిద్ధం చేసే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మహిళలు, గ్రామ ప్రజలు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు వీలుగా ఘాట్ వద్ద మట్టి పనులు చేపడుతున్నారు. పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బతుకమ్మ వేడుకలు సంప్రదాయబద్ధంగా, సంతోషంగా నిర్వహించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. బతుకమ్మ ఆడిన అనంతరం గ్రామ ప్రక్కల ఉన్నటువంటి చెరువు లో బతుకమ్మ లు నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మన సంస్కృతి -- మన సంప్రదాయం మన బతుకమ.

## దళిత మహిళకు ఆర్థిక సహాయం

**గ్రామ ఉపసర్పంచ్ రాస మల్ల కృష్ణయ్య**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండల పరిధిలోని వేపూరు గ్రామంలో ఒక దళిత మహిళ అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్ రాస మల్ల కృష్ణయ్య ఆర్థిక సహాయం చేశారు. అట్టి మహిళకు పరిస్థితులు బాగా లేక బాధపడుతున్న సందర్భంగా తెలుసుకున్న ఉపసర్పంచ్ రాస మల్ల కృష్ణయ్య తన వంతుగా 2000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పి రమేష్ వార్డు సభ్యులు దార శిరీష శంకర్ పి వెంకటేష్ పి సుల్తాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిపల్లి గ్రామంలో దుర్గామాతను దర్శించుకున్న మండల కాంగ్రెస్ నాయకులు



**చిన్నంబావి,అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో కొలువుదీరిన దుర్గామాతను మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులతో లక్ష్మీపల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కృష్ణప్రసాద్ యాదవ్, తేజారెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ గౌడ్, భాస్కర్ యాదవ్, సత్యనారాయణ, శేఖర్, సురేష్ యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్డులు రాక వైద్యం అందక పెన్షనర్ల పాట్లు

**పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు ఎప్పుడు**

**పెన్షనర్లు ఉద్యమాలకు సిద్ధంకండి**

**ఎస్టిపిఏటి జిల్లా నేత పరిశపుల్లయ్య**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సమస్యల వలయంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఉద్యమాలకు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లను కోరారు.

శనివారం ఎస్టిపిఏటి జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం కృషిభవన్ లో జరిగింది.

సమావేశంలో జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడారు. ఐదు నెలలుగా పెన్షనర్లు ఉద్యోగులు నుండి హెల్త్ స్కీమ్ ప్రీమియం మినహాయిస్తున్నప్పటికీ లబ్దిదారులకు ప్రకటించిన విధంగా హెల్త్ కార్డులు ఇవ్వటంలో అస్వస్థత కు గురైన పెన్షనర్లు ఉద్యోగులకు వైద్యం అందించటంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందినదని ఎస్టిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య విమర్శించారు. హెల్త్ కార్డులలో సవరణ మార్పులు తొలగింపుల కు ఆప్షన్ ఇస్తే వేలాది పెన్షనర్ల కు హెల్త్ కార్డులు వస్తాయని పెన్షనర్లకు ఈ సౌకర్యం కల్పించటానికి రాష్ట్ర అధికారులు అలసత్వం వహిస్తున్నారని పెన్షనర్ల నేత పుల్లయ్య పేర్కొన్నారు.

2024 మార్చి తరువాత ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు లో విపరీత జాప్యం నివారించాలని బకాయపడ్డ మూడువిడతల డిఏర్ మంజూరు చేయాలని పిఆర్సి నివేదికను బహిర్గతం చేసి తక్షణం దానిని అమలు చేయాలని అదే విధంగా 2024 తరువాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు ప్రతి నెలా డిఆర్ బిల్లులు ఉద్యోగ విరమణ చేసిన చోట చేయించడం చాలా కష్టతరమౌతున్నదని డిఆర్ ఏరియర్ బిల్లులు ట్రెజరీలో చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేటు ఏర్పాటు చేయాలని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోను అన్ని జిల్లా కేంద్రాలలో పెన్షనర్ల కోసంపెన్షనర్ల భవన్ లు నిర్మించాలని డిసెంబర్ 17 పెన్షనర్ల దినోత్సవం జిల్లా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని ఎస్టిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందన సరిగాలేదని రాష్ట్ర కార్యదర్శి వి మేడిపసుపాదం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ పిలుపిచ్చారు.

సమావేశంలో సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ కొలికొండ శరత్ బాబు ఊడుగు వెంకటేశ్వర్లు,కెశ్యామ్ సుందర్,జిల్లా కార్యదర్శులు తాడి అంజలి, బోజెడ్ల కృష్ణ కుమారి, బెల్లం రాధాకృష్ణ మూర్తి, కనపర్తి నాగప్రసాద్, ఊడుగు సుధాకర్ రావు, పివిఆర్కే ప్రసాదరావు, మహ్మద్ హుస్సేన్, చాపలమడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి చౌరస్తా ఫ్లైఓవర్‌పై భిన్నాభిప్రాయాలు

**వ్యాపారాలు దెబ్బతింటాయంటున్న యజమానులు.. బైపాస్ లేదా జంక్షన్ సిగ్నల్స్ కోసం డిమాండ్**

**ప్రాణాలతో చెలగాటం వద్దు.. ఫ్లైవర్ నిర్మాణం అత్యవసరమంటున్న స్థానికులు, వాహనదారులు**



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ప్రతిపాదించిన ఫ్లైఓవర్ నిర్మాణం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాజెక్టుపై అటు వ్యాపారులు, ఇటు స్థానిక ప్రజల నుండి భిన్నమైన డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మించవద్దంటూ కమర్షియల్ బిల్డింగ్ యజమానులు, వ్యాపారులు, పలువురు రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఇక్కడి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. చౌరస్తాలో ప్రమాదాల నివారణకు కేవలం జంక్షన్ వ్యవస్థతో కూడిన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, లేదంటే పట్టణానికి వెలుపల నుండి బైపాస్ రహదారిని నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఫ్లైఓవర్ లేకుంటే ప్రాణాలకే ముప్పు: స్థానికులు, వాహనదారులు**

మరోవైపు వ్యాపారుల డిమాండ్‌ను స్థానిక ప్రజలు, రవాణా వాహన యజమానులు, పాదచారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వలిగొండ నుండి తొర్రూరు వెళ్లే జాతీయ రహదారి తిరుమలగిరి మండల కేంద్రం గుండా వెళ్తుండటం, అలాగే నాలుగు జిల్లాల సరిహద్దు కావడంతో ఈ చౌరస్తాలో భారీ వాహనాల రద్దీ విపరీతంగా ఉంటోందని వారు గుర్తు చేస్తున్నారు. నిత్యం పక్క గ్రామాల నుండి వేలాది మంది ప్రజలు తమ అవసరాల కోసం ఇక్కడికి వస్తుంటారని, ప్రస్తుతం రోడ్డు దాటాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫ్లైఓవర్ నిర్మించకుండా కేవలం బైపాస్ రోడ్డు వేస్తే తిరుమలగిరి మండలం, మున్సిపాలిటీ అభివృద్ధి పరంగా పూర్తిగా నష్టపోతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఫ్లైఓవర్ నిర్మిస్తేనే ప్రమాదాలు తగ్గి వాహనదారులకు, కాలినడకన వెళ్లేవారికి శాశ్వత ప్రాణరక్షణ లభిస్తుందని స్పష్టం చేశారు. కేవలం కొంతమంది వ్యాపారుల స్వార్థం కోసం ఫ్లైఓవర్ ఆపితే, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే అవుతుందని హెచ్చరించారు. అందరికీ మేలు జరిగేలా ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించడమే ఉత్తమమని స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## పద్మాక్షి గుట్టలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటిన ప్రముఖులు

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండలోని పద్మాక్షి గుట్ట వద్ద గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, వన సేవ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు , ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ , శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై వారు ప్రాధాన్యతను చాటిచెప్పారు. నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, పచ్చని చెట్ల నరికివేత వంటి సమస్యలను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని పిలుపునిచ్చారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ పచ్చదనం పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ కార్యక్రమం తెలియజేసింది. మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమంగా మిగిలిపోకుండా, వాటిని పెంచి పెద్దవిగా చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని నాయకులు సూచించారు.

## వెల్జాల్ గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ

**పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ 'ఎల్ నీనో ' ప్రభావం తో వర్షాలు సరిగా పడకపోవడం తో రైతులు ఆరు తడి పంటలు వేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది.. అదేవిధంగ...! ఎల్ నీ నో తో ప్రభావంతో పని లేనీ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించి వారికి డబ్బులు ఇప్పించే బాధ్యత గ్రామపంచాయతీ సెక్రటరీ తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.ఎల్ నినో ప్రభావంతో ప్రజలు నీటిని పొదుపుగా వాడవల్సిందిగా కోరడం జరిగింది .వర్ష బావా పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామసభలో తీర్మానించడం జరిగింది. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిందిగా .గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఢ గ్రామపంచాయతీ సెక్రెటరీ ని కోరడం జరిగింది.ఎం ఏ.అజీజ్ వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణకు తెర.. రైతులకు విద్యుత్ భరోసా

**రూ.2.10 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభించిన.... ఎమ్మెల్యే బాలు నాయక్**

**మహిళా సమాఖ్య భవనం ప్రారంభం.. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**



**పెద్ద అడిశర్లపల్లి, అక్షిత ప్రతినిధి:** రైతుల పదేళ్ల నిరీక్షణకు తెరపడింది. పీఏ పల్లి మండలం మేడారం గ్రామ పరిధిలోని రంగారెడ్డి గూడెంలో రూ. 2.10 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం ప్రారంభించారు. అనంతరం నూతన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంగారెడ్డి గూడెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్న రైతులు, స్థానిక ప్రజల పదేళ్ల కల నెరవేరిందన్నారు. సబ్‌స్టేషన్ అందుబాటు లోకి రావడంతో పరిసర ప్రాంతాల రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు లో–వోల్టేజీ, అధిక లోడ్ సమస్యలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా రైతులు పంట నష్టపోయే పరిస్థితి రాకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**మహిళా సంఘాలకు అండగా ప్రభుత్వం**

మహిళా సమాఖ్య భవనం మహిళా సంఘాల సమావేశాలకు, పొదుపు, రుణాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి భరోసా**

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కల్యాణలక్ష్మి పథకం లక్ష్యమని బాలు నాయక్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రైతుల సంక్షేమం, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నెర్మటి సతీష్ రెడ్డి, మావిల్ల లక్ష్మీనారాయణ యాదవ్,ఏవీ రెడ్డి, సత్యం రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, ఎలూగూరి జయమ్మ, భాస్కర్ రెడ్డి, గొంగడాల వెంకటయ్య, రాగం అంజయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, , ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, మద్దిమడుగు రామస్వామి, కొర్ర రాంసింగ్, మండల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్మిట్ రూముల్లో అపరిశుభ్రత

### మద్యం విక్రయాలకే పరిమితమవుతున్న పర్యవేక్షణ

కరీంనగర్ అక్షిత బ్యూరో: కరీంనగర్ జిల్లా కేంద్రం లో గల మద్యం విక్రయ కేంద్రాలకు అనుబంధంగా నిర్వహిస్తున్న పర్మిట్ రూముల్లో పరిశుభ్రత అంశం ప్రశ్నార్థకంగా మారుతోందన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. వినియోగదారులు కూర్చునే ప్రాంతాలు, చేతులు కడుక్కునే ప్రదేశాలు, మరుగుదొడ్లు, పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి అవసరమని పలువురు చెబుతున్నారు.

**"శుభ్రతపై నిఘా ఏది"**

పర్మిట్ రూముల్లో నిబంధనల ప్రకారం పరిశుభ్రత పాటిస్తున్నారా, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య వసతులు అందుబాటులో ఉన్నాయా, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారా, వంటి అంశాలను సంబంధిత అధికారులు తనిఖీ చేయాల్సి ఉంటుంది. అయితే తనిఖీలు ఎంత తరచుగా జరుగుతున్నాయి, తనిఖీల్లో లోపాలు గుర్తిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**"కస్టమర్లకు ఇబ్బందులు"**

కొన్ని చోట్ల శుభ్రత లోపిస్తే దుర్వాసన, చెత్త పేరుకుపోవడం, అపరిశుభ్రమైన కూర్చునే ప్రదేశాలు వంటి సమస్యలు వినియోగదారులకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు కూడా అందించే పర్మిట్ రూముల్లో పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం అవసరం.

**"వంటశాలలపై ప్రత్యేక దృష్టి అవసరం"**

ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించే చోట్ల వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీటి నాణ్యత వంటి అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. నిబంధనలు పాటించని సందర్భాల్లో సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి.







**"మరుగుదొడ్ల పరిస్థితి"**

పర్మిట్ రూములకు వచ్చే వినియోగదారులకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంటే వాటి నిర్వహణ కూడా కీలకమే. క్రమం తప్పకుండా శుభ్రపరచడం, నీటి సౌకర్యం కల్పించడం, వ్యర్థాల తొలగింపు వంటి అంశాలను నిర్వాహకులు పట్టించుకోవాల్సి ఉంటుంది.

అధికారుల తనిఖీలపై ప్రశ్నలు ""ఎక్సైజ్, మున్సిపల్, ఆహార భద్రత ""తదితర సంబంధిత విభాగాల పరిధిలోకి వచ్చే అంశాలపై సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తే లోపాలను గుర్తించే అవకాశం ఉంటుంది. గతంలో తనిఖీలు ఎన్ని జరిగాయి, ఎన్ని నోటీసులు జారీ చేశారు, ఎవరిపై చర్యలు తీసుకున్నారు, అనే వివరాలు బహిర్గతమైతే పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**"ఫిర్యాదులు వస్తే స్పందన ఏంటి"**

వినియోగదారులు లేదా స్థానికులు అపరిశుభ్రతపై ఫిర్యాదు చేసినప్పుడు వాటిని పరిశీలించి, వాస్తవ పరిస్థితిని నిర్ధారించి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగితే సమస్య కొనసాగుతూనే ఉండే అవకాశం ఉంది.

**"శుభ్రతపై తనిఖీలు ఏం పరిశీలిస్తారు"**

పర్మిట్ రూమ్ పరిసరాల పరిశుభ్రత, కూర్చునే ప్రదేశాల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల పరిశుభ్రత, చెత్త, వ్యర్థాల తొలగింపు, ఆహారం తయారీ ప్రదేశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, నిబంధనల ఉల్లంఘనపై జారీ చేసిన నోటీసులు అధికారులు స్పష్టం చేయాల్సిన అంశాలు పర్మిట్ రూములపై చివరిసారిగా ఎప్పుడు తనిఖీలు నిర్వహించారు, ఎన్ని కేంద్రాలను తనిఖీ చేశారు, ఎన్ని లోపాలు గుర్తించారు, ఎన్ని నోటీసులు జారీ చేశారు, నిబంధనలు పాటించని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, అనే వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

## నూతన జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో

# ఆర్టీఏ సేవలు ప్రారంభం

### కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో అందుబాటులోకి సేవలు

### ప్రజలు, వాహనదారులు నూతన కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించి ఇటీవలే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిచే ప్రారంభించిన నూతన జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఏ సేవలు శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్ తెలిపారు. నూతన కార్యాలయం నుంచి రవాణా శాఖకు సంబంధించిన సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు రవాణా శాఖ సేవలను మరింత చేరువ చేయడంతోపాటు, వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో నూతన కార్యాలయాన్ని శుక్రవారం నుండి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతమైన కొల్లాపూర్ చౌరస్తా వద్ద, కలెక్టరేట్ సమీపంలో కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల నాగర్ కర్నూలు జిల్లా నలుమూలల వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు కార్యాలయాన్ని చేరుకోవడం సులభతరమవుతుందని ఆయన తెలిపారు. రవాణా శాఖకు సంబంధించిన పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రవాణా శాఖ పనులు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు తదితర సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. సంబంధిత సేవలను పొందేందుకు అవసరమైన పత్రాలతో కార్యాలయానికి రావాలని సూచించారు. నూతన కార్యాలయంలో ఆర్టీఏ సేవలు ప్రారంభం కావడంతో జిల్లా ప్రజలకు రవాణా శాఖ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలు, వాహనదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని తమ రవాణా శాఖ సంబంధిత పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్ కోరారు.

## తెలకపల్లి మాష్టి కుల సంఘంని ఎన్నుకోవడం

### రాష్ట్ర కన్వీనర్ ఇటికాల బిక్షపతి



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం మాష్టి కుల హక్కుల పోరాట సమితి కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మాష్టి కుల సంఘం ని ఎన్నుకోవడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కన్వీనర్ ఇటికాల బిక్షపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనం వెంకటయ్య మరియు దర్శనం బాలకృష్ణ పాల్గొనడం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా మాష్టి కుల సంఘం జిల్లా అధ్యక్షులుగా దర్శనం వెంకటయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా బుద్దుల నిరంజన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుద్దుల మహేష్ జిల్లా కన్వీనర్ గా బుద్దుల కృష్ణయ్య జిల్లా కో కన్వీనర్ దర్శనం బంగారయ్య జిల్లా ట్రెజరర్ గా దర్శనం ఆంజనేయులు జిల్లా ఉప కార్యదర్శి ఎనెబర్ల శీను జిల్లా సలహాదారులు బుద్దుల బాలయ్య మరియు దర్శనం ఎల్లస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులుగా దర్శనం శీను,,బుద్దుల చంద్రయ్య, ఈశ్వరయ్య, రాజు శివ లను ఎన్నుకోవడం జరిగింది.

## అబుదాబిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సెల్ కో కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్




కాజీపేట్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబుదాబిలోని ఇండియన్ సోషల్ అండ్ కల్చరల్ సెంటర్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంబసీ ఆఫ్ ఇండియా కౌన్సలర్ సౌమ్య గుప్తా, డా. బాలాజీ రామస్వామి మరియు ఇండియన్ సోషల్ అండ్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు బిజి థామస్ తో కలిసి పాల్గొన జిడబ్ల్యూఎంసి 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సెల్ కో కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతిని చాటేలా మహిళలు అందమైన బతుకమ్మలతో వేడుకల్లో పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేశారు. ప్రముఖ కళాకారుడు డాక్టర్ కోకిల నాగరాజు నృత్య దర్శకత్వంలో వచ్చిన ప్రదర్శనలు, గాయకులు అంజలి పులిలంటి, సోనీ యాదర్ల, సోనీ పటేళ్ల ఆటపాటలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలు తెచ్చిన మహిళలకు, సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులకు నిర్వాహకులు ప్రత్యేక బహుమతులు అందజేశారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించేందుకే గత పది సంవత్సరాలుగా ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు టీ ఎఫ్ఏ అధికార ప్రతినిధి రాజా శ్రీనివాస రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఎఫ్ఏ ప్రతినిధులు శ్రీనివాస్, గంగారెడ్డి, వంశీ, అశోక్, జగదీశ్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

